**రంజాన్ వేళలు**
ఇఫ్తార్ - బుధవారం
సాయంత్రం - 6:35
సహర్ - గురువారం
ఉదయం - 4:46

అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో సత్తా చాటాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 6వ తేదీన తుక్కుగూడలో 'జనజాతర' పేరుతో మరోసారి భారీ బహిరంగసభ నిర్వహించనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ మరోసారి తుక్కుగూడ సెంటిమెంట్‌గా సభ నిర్వహణకు సంబంధించిన పనులు చకచకా సాగుతున్నాయి.



సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్లార్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

# జనజాతరకు సన్నద్ధం!

- లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా ముందుకు
- హాజరు కానున్న అధినేతలు ఖర్గే, రాహుల్, ప్రియాంకాగాంధీ
- ఏర్పాట్లు ముమ్మరం చేసిన పార్టీ నేతలు
- సభకు 10లక్షల మంది తరలింపు
- కాంగ్రెస్‌కు కలిసొచ్చిన తుక్కుగూడ!

## 6న తుక్కుగూడలో కాంగ్రెస్ భారీ బహిరగ సభ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 2) : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు గాను 14 స్థానాలకు పైగా గెలుచుకోవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో సత్తా చాటాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 6వ తేదీన తుక్కుగూడలో జనజాతర పేరుతో మరోసారి భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. సుమారు వంద ఎకరాల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. 50ఎకరాల్లో వేర్వేరు చోట్ల పార్కింగ్ స్థలాలను గుర్తించారు. కాంగ్రెస్‌కు రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం తుక్కుగూడ సెంటిమెంట్‌గా మారింది. ఈ వేదికపై గత ఏడాది సెప్టెంబరు 16, 17 తేదీల్లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)లో ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ అసెంబ్లీ ఎన్నికలకు ఆరు హామీలను ఇక్కడి నుంచే విడుదల చేశారు. తెలంగాణలో తొలిసారి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఆ ఆరు హామీలు కీలకంగా మారిన విషయం విదితమే.

### జన సమీకరణలో నిమగ్నం

జనజాతర బహిరంగ సభకు 10 లక్షల మంది ప్రజలను తరలించేందుకు లక్ష్యం పెట్టుకున్నారు. ఇందుకు సంబంధించి పార్టీ నేతలు ఇదే పనిలో నిమగ్నమయ్యారు. జాతీయ స్థాయి నేతలు హాజరు అవుతుండడంతో అదే స్థాయిలో ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోను ఇక్కడే విడుదల చేయనున్నారు. జాతీయ స్థాయిలో కార్యాచరణ ఇక్కడి నుంచే ప్రారంభించేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది.

### సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలన

బహిరంగ సభ ఏర్పాట్లను సీఎం రేవంత్‌రెడ్డి టీపీసీసీ హోదాలో దగ్గరుండి పరిశీలిస్తున్నారు. మంగళవారం ఆయన తుక్కుగూడలో పర్యటించారు. జనజాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో చనువుగా ఉన్నారు. ఇద్దరికి ఒకరంటే ఒకరు పడదనే ప్రచారానికి కూడా తెరపడింది. సభా ఏర్పాట్ల పరిశీలనలో ఒకే వాహనంపై వెళ్లారు. వారిద్దరి మధ్య జరిగిన సంభాషణను చూసిన పార్టీ నేతలు ఎంతో సంతోషపడ్డారు. సభాఏర్పాట్లను సీఎంతో పాటు మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, ఏఐసీసీ నేత వంశీచంద్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మధుయాష్కీగౌడ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, బి.మనోహర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, దేపభాస్కర్‌రెడ్డి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, సిద్దేశ్వర్, జానకిరాం, కాకిఈశ్వర్, కూనయాదయ్య, తదితరులతో కలిసి పరిశీలించారు. సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై నిర్వాహకులకు సీఎం రేవంత్ పలు సూచనలు చేశారు.

### ప్రముఖుల హాజరు

జనజాతర సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అధినేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ హాజరు కానున్నారు. అదే రోజున జాతీయ కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టో విడుదల చేయనున్నారు. ఈ సభా వేదికగా పార్టీలోకి భారీగా చేరికలుంటాయని తెలుస్తోంది.



సభా వేదిక నిర్మాణానికి సాగుతున్న ఏర్పాట్లు



రథాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు

## నేదునూరులో ఘనంగా రథోత్సవం

కందుకూరు, ఏప్రిల్ 2: కందుకూరు మండలంలోని నేదునూరు గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఉదయం రథోత్సవాన్ని నిర్వహించారు. అలయ కమిటీ ధర్మకర్త కాసుల అంజిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పద్మావతి, వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహించారు. వేద పండితులు వట్టిపల్లి రామశర్మ నేతృత్వంలో ఉదయం గ్రాస్తులు, భక్తులతో కలిసి రథంపై ఉత్సవ విగ్రహాలను ఉంచి గోవింద నామస్మరణతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సోలిపేట అమరేందర్‌రెడ్డి, చందా భాస్కర్, రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. బుధవారం చక్రస్నానం, సప్తావరణాలతో బ్రహ్మోత్సవాలను పూర్ణాహుతి చేయనున్నట్లు అలయ ధర్మకర్త కాసుల అంజిరెడ్డి తెలిపారు.

## కేసీఆర్ సభను విజయవంతం చేద్దాం

చేవెళ్ల, ఏప్రిల్ 2 : చేవెళ్ల గడ్డపై బీఆర్‌ఎస్ జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలంతా కృషిచేయాలని మాజీ మంత్రి సబితారెడ్డి అన్నారు. చేవెళ్లలో ఈ నెల 13న నిర్వహించే కేసీఆర్ నిర్వహించే బహిరంగ సభ స్థలాన్ని మంగళవారం ఎమ్మెల్యేలు పరిశీలించారు. సబితారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందయాన్నారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్లలో బీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. 13న చేవెళ్లలో బహిరంగ సభ ఉంటుందన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యేలు యాదయ్య, గాంధీ, ప్రకాశ్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, ప్రభాకర్, బాల్‌రాజ్, అనంత్‌రెడి, యాదగిరి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు, నాయకులు

# పీవో,ఏపీవోలకు పోలింగ్‌పై అవగాహన ఉండాలి

- కలెక్టర్ శశాంక

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 2 : పోలింగ్ ప్రక్రియపై పీవో, ఏపీవోలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. ఎలాంటి సందేహాలున్నా శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మహేశ్వరం నియోజవర్గ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు బాలాపూర్ మండలం గుర్రంగూడలోని స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఫెలిసిటేషన్ సెంటర్లు, పీవోలు, ఏపీవోలకు అందిస్తున్న హ్యాండ్ బుక్, శిక్షణ ఇస్తున్న తీరును ఆయన పరిశీలించారు. పీవోలు, ఏపీవోలను ఉద్దేశించి కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల విధులకు సంబంధించి అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంతకు ముందు ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులు కూడా ట్రైనింగ్ క్లాసులు వినాలని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పీవోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకూ తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలని తెలిపారు. కొందరు పీవోలు శిక్షణకు రాకుండా అంతా తమకు తెలిసిందేనని అతి విశ్వాసంతో తప్పులు చేస్తారని చెప్పారు. డిస్ట్రిబ్యూషన్ రోజు ఈవీఎంలు తీసుకొని పోలింగ్ పూర్తయిన తర్వాత సాయంత్రం కాగానే వాటిని తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత పీవోలదేనని తెలిపారు. పోలింగ్ రోజు, పోలింగ్ తర్వాత రిపోర్ట్ తయారు చేయాలని ఆయన చెప్పారు. కలెక్టర్ వెంట మహేశ్వరం ఆర్డీవో సూరజ్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ శశాంక

### తాగునీటి సమస్య ఉంటే..
### 9347492260 నెంబర్‌కు ఫోన్ చేయండి

తాగునీటి సమస్య ఉంటే వెంటనే 9347492260 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ అధికారులు, ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, డీఎల్‌పీవోలు చర్యలు తీసుకోవాలని చెప్పారు. మంచి నీటి సమస్యను చెప్పుకునేందుకు జిల్లా పంచాయతీ కార్యాలయంలో కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.



అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న యాదగిరి

## అవిశ్వాసానికి ముందే మున్సిపల్ వైస్‌చైర్మన్ రాజీనామా

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 : అవిశ్వాస పరీక్షకు ముందే ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల యాదగిరి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని మంగళవారం జిల్లా అదనపు అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్‌లకు అందజేశారు. బీఆర్‌ఎస్‌కు చెందిన యాదగిరిపై కాంగ్రెస్, పలువురు బీఆర్‌ఎస్ సభ్యులు అవిశ్వాస పరీక్ష నోటీసులు ఇవ్వగా ఈ నెల 4వ తేదీ మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించేందుకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉంటే బల పరీక్షకు ముందే యాదగిరి పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే తాను రాజీనామా చేస్తున్నట్టు యాదగిరి తెలిపారు. మున్సిపాలిటీలో కొంతకాలంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఫిబ్రవరి 16న చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి(కాంగ్రెస్)పై బీఆర్‌ఎస్, బీజేపీ సభ్యులు పెట్టిన అవిశ్వాసం వీగింది. తదనంతరం వైస్‌చైర్మన్ యాదగిరిపైనా అవిశ్వాస నోటీసులు ఇచ్చి కౌన్సిలర్లు క్యాంప్‌నకు వెళ్లారు. ఇదిలా ఉంటే బల పరీక్షకు ముందే యాదగరి రాజీనామా చేయడంతో ఉత్కంఠకు తెరపడింది.

## గంజాయి ముఠా అరెస్టు

- 580గ్రాముల గంజాయి, 428 చాక్లెట్లు స్వాధీనం

మొయినాబాద్ రూరల్, ఏప్రిల్ 2 : గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్న ఘటన మండల పరిధి తోలుకట్టలో చోటుచేసుకుంది. సీఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తోల్కట్టలోని చన్‌వెళ్లి రాంచందర్ పొలంలోని రేకుల షెడ్డులో బిహార్‌కు చెందిన సౌరభ్‌కుమార్‌యాదవ్(20), ముజ్తబాఅలీఖాన్(25) అద్దెకుంటున్నారు. గ్రామానికి చెందిన మాణిక్యానికి చెందిన వెల్డింగ్ షాప్‌లో సౌరభ్ పనిచేస్తున్నాడు. ముజ్తబా లంగర్‌హౌజ్‌లో జ్యూస్ మేకర్‌గా పనిచేస్తున్నాడు. సౌరభ్ బిహార్ నుంచి గంజాయి తెచ్చి స్థానికులకు సరఫరా చేస్తున్నాడు. చాక్లెట్ల రూపంలోనూ విక్రయిస్తున్నాడు. మంగళవారం గంజాయి సరఫరాపై సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ఎస్వోటీ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని మొయినాబాద్ పోలీసులకు అప్పగించారు. వారినుంచి 580గ్రాముల గంజాయి, 428 గంజాయి చాక్లెట్లు, ఒక ప్యాకింగ్ మిషన్, ప్యాకింగ్ సాచెట్, 5ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ముజ్తబా అలీఖాన్‌పై నగరంలోని వివిధ పీఎస్‌ఎలలో 10 చోరీ కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉంటే ఎస్వోటీ పోలీసులు వ్యభిచార గృహాలు, కోడిపందాల స్థావరాలు, బెల్టు దుకాణాలు, గంజాయి ముఠాలు, అక్రమ కార్యకలాపాలు నిర్వహించే ఫాంహౌజ్‌లపై నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

వరిధాన్యం కోతలు ఇప్పుడిప్పుడే ప్రారంభం అవుతున్నాయి. వాటిని అమ్ముకునేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. మొత్తం 39 కొనుగోలు కేంద్రాల ద్వారా 40వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా ప్రతీ సంవత్సరం ఈ సీజన్‌లో వర్షాలు కురిసి పంట తడుస్తుండడంతో ప్రభుత్వం ఈ సారి ముందస్తు చర్యలు చేపడుతోంది. వర్షానికి ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్లు సరఫరా చేసే పనిలో పడింది. అయితే, గత వానాకాలంలో లక్ష్యం మేరకు ప్రభుత్వం ధాన్యాన్ని కొనలేకపోయింది. కనీసం ఈ సారైనా ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

- 40వేల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం
- 39 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- త్వరలో ప్రారంభించనున్న కేంద్రాలు



# ధాన్యం కొనుగోలుకు రెడీ!

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 2 : జిల్లాలో ప్రస్తుత యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పౌర సరఫరాల శాఖ సన్నద్ధమవుతోంది. వరి కోతలు ఊపందుకోవడంతో అందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళిక రూపొందించారు. కొనుగోళ్లకు అవసరమయ్యే సామగ్రి అందుబాటులో ఉంచే ఏర్పాట్లపై దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా 1,27,263 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో ప్రధానంగా 95,134 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. వరి సాగుకు అనుగుణంగా దిగుబడిపై పౌర సరఫరాల శాఖ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. 40వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కేంద్రాలకు రానున్నట్లు అంచనా వేసింది. ఇందుకు సంబంధించి మొత్తం 39 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో ఐకేపీ ద్వారా మూడు, పీఏసీఎస్ ద్వారా 27, డీసీఎంఎస్ ద్వారా 9 కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒకవేళ అకాల వర్షాలు వచ్చినా ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో అదనంగా టార్పాలిన్లు నిల్వ చేస్తున్నారు. కేంద్రాల్లో ఎక్కువ ధాన్యం నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు రవాణా చేసేందుకు వీలుగా సరిపడా వాహనాలను ఏర్పాటు చేశారు. రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

### లక్ష్యం చేరడం కష్టమే..?

ఈ సారి ఎండలు విపరీతంగా కొడుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. సాగు చేసిన వరిని కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. ధాన్యం సేకరణ లక్ష్యం తక్కువగానే ఉన్నప్పటికీ లక్ష్యం చేరేలా కనిపించడం లేదు. ఇప్పటికే జిల్లాలో కరువు ఛాయలు కనిపిస్తున్నాయి. పంటలు ఎండి పోతుండటంతో రైతులు వాటిని కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. ట్యాంకర్లతో నీటిని పెడుతున్నారు. ఇప్పటికే జిల్లాలో సుమారుగా 1500 ఎకరాలకు పైగా వరి ఎండిపోయింది. దీంతో వరి దిగుబడి తక్కువగా వచ్చే అవకాశాలున్నాయి.

### వానాకాలంలో కొన్నది కొంతే..!

గత వానాకాలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలపై రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఎక్కువ శాతం మంది ప్రైవేట్ వ్యాపారుల వైపే మొగ్గు చూపడంతో కొనుగోలు కేంద్రాల లక్ష్యం నెరవేరలేదు. జిల్లాలో ధాన్యం సేకరణకు ప్రభుత్వం 33 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. 87,582 మెట్రిక్ టన్నుల సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.. కానీ, రూ.22 కోట్ల విలువగల 10,016 టన్నుల ధాన్యం మాత్రమే సేకరించింది. సన్న రకాలపై రైతులు ఆసక్తి చూపడం.. వాటికి ప్రభుత్వం ఇచ్చే ధర గిట్టుబాటు కాకపోవడం, డబ్బులు సకాలంలో ఇవ్వడం లేదని, తరుగు పేరిట దోపిడీకి పాల్పడుతుతుండటంతో రైతులు ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకున్నారు.

## రేపు బషీరాబాద్ మండల సర్వసభ్య సమావేశం

బషీరాబాద్, ఏప్రిల్ 2: మండల సర్వసభ్య సమావేశం రేపు(గురు వారం) నిర్వహించనున్నట్లు బషీరాబాద్ ఎంపీడీవో రాఘవులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ కరుణ అజయ్‌ప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హాజరరవుతారన్నారు. డివిజన్, మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో పాటు ప్రత్యేకాధికారులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

# రవాణాశాఖకు కాసుల పంట!

- 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 4449.14 కోట్లు
- రంగారెడ్డిలో అత్యధికంగా రూ.1688.78 కోట్లు
- రెండో స్థానంలో హైదరాబాద్ రూ. 1462.04 కోట్లు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి) : రవాణాశాఖకు ఈ ఆర్థిక సంవత్సరం(2023-24)లో కాసుల పంట పండింది. వాహనాల పన్ను రూపంలో భారీ స్థాయిలో ఆదాయం సమకూరింది. వాహనాల లైఫ్‌ట్యాక్స్, ఫీజులు, సర్వీస్ చార్జీలతో పాటు గ్రీన్‌ట్యాక్స్‌లన్నీ కలిపి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో రికార్డు స్థాయిలో రవాణాశాఖకు రూ. 4,449.14 కోట్ల ఆదాయం వచ్చింది. రంగారెడ్డి నుంచి అత్యధికంగా రూ.1,668.78 కోట్లు, హైదరాబాద్ నుంచి రూ. 1,462.04, మేడ్చల్ నుంచి రూ.1298.33 కోట్లు ఆదాయం సమకూరింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రవాణాశాఖకు రూ.6,990 కోట్ల ఆదాయం సమకూరగా.. సింహభాగం (రూ.4450 కోట్లు) మూడు జిల్లాల నుంచే కావడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6,390 కోట్ల ఆదాయం వచ్చింది. గతేడాదితో పోల్చితే 9.38 శాతం ఆదాయం పెరిగిందని అధికారులు తెలిపారు. గ్రేటర్ పరిధిలో ఖరీదైన కార్లతో పాటు ఫ్యాన్సీ నెంబర్లకు పెద్ద మొత్తంలో రవాణశాఖకు ఆదాయం వస్తుంది.

## మేడ్చల్ జిల్లాలో పెద్దరాతియుగం నాటి సమాధులు

- 4వేల ఏళ్లనాటివంటున్న తెలంగాణ చరిత్ర బృంద సభ్యులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్2(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లెలో పెద్దరాతియుగం నాటి సమాధులను గుర్తించినట్లు కొత్త తెలంగాణ చరిత్ర బృంద సభ్యులు తెలిపారు. ఆ ప్రదేశంలో నెలవైన గుండ్రటి రాళ్లు, పలకరాళ్లతో పాటు 12నుంచి14 అడుగుల ఎత్తులోని మెన్హిర్ల(నిటారుగా నిలబెట్టిన రాళ్లు)ను పరిశీలించిన అనంతరం అక్కడ పెద్ద ఎత్తున సమాధులున్నట్లు గుర్తించామని కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లాలో ఇటీవలకాలంలో పదితావుల్లో రాతిచిత్రాలు, పెద్దరాతి యుగం సమాధులు, రాతిపనిముట్లను తమ బృందం గుర్తించినట్లు బృందం సభ్యులు వివరించారు. కొన్నివేల ఏళ్ల చరిత్రకు సాక్ష్యమైన సమాధులను పరిరక్షించాలి అని తెలంగాణ వారసత్వశాఖ అధికారులను అహోబిలం కరుణాకర్, మహమ్మద్ నసీరుద్దీన్, కొరివి గోపాల్ తదితరులు కోరారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, ఏప్రిల్ 2: వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్టు, గౌరవ వేతనం ప్రాతిపదికన వివిధ కేటగిరీల్లో పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.నాగమణి తెలిపారు. కాంట్రాక్టు ప్రతిపాదికన ఐదు ప్రొఫెసర్, 11అసోసియేటెడ్ పోస్టులు, ఆరు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు. గౌరవ వేతనంతో పనిచేసేందుకు ఖాళీగా ఉన్న 21 సీనియర్ రెసిడెంట్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులు, ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఈనెల 6వ తేదీన ఉదయం 9 గంటలకు కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు. వివరాలకు https://gmcvikarabad.org/ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆమె సూచించారు.



# మూడోసారి దేశప్రధాని మోదీనే..

- పార్టీ మారిన రంజిత్‌రెడ్డికి బుద్ధి చెప్పండి
- మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

తాండూరు రూరల్, ఏప్రిల్ 2: దేశ ప్రధానిగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోదీనే ఉంటారని బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కరన్‌కోట్, చంద్రవంచ, మల్కాపూర్, కోటబాస్పల్లి, ఐనెల్లి, జినుగుర్తి, గౌతాపూర్, చెంగోల్ గ్రామాల్లో ప్రజాఆశీర్వాద యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడారు.. గ్రామపంచాయతీల అభివృద్ధికి నిధులు ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కిందన్నారు. దేశం సురక్షితంగా ఉండాలంటే బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎంపీగా ఉన్న రంజిత్‌రెడ్డి దేవుడి భూములను కబ్జా చేశారని ఆరోపించారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారినా రంజిత్‌రెడ్డిని ఓటుతో బుద్ధిచెప్పాలని కోరారు.



ప్రజా ఆశీర్వాదయాత్రలో ప్రసంగిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

### డీసీసీబీ మాజీ చైర్మన్‌ను కలిసిన కొండా

మండలంలోని కోటబాస్పల్లి గ్రామానికి చెందిన మాజీ డీసీసీబీ చైర్మన్ సిరిగిరిపేట్ సాయిరెడ్డిని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కలిశారు. కోటబాస్పల్లిలోని సాయిరెడ్డిని నివాసానికి వెళ్లి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇరువురు రాజకీయ విషయాలపై చర్చించుకున్నారు. అందరి ఆశీస్సులతో తాను ఎంపీ ఎన్నికల్లో గెలుస్తానని విశ్వేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఉప్పరి రమేష్, గాజుల శాంత్‌కుమార్, మండల అధ్యక్షుడు ప్రభుశంకర్, నాయకులు బొప్పి శ్రీహరి, సంజీవరెడ్డి, సంజీవరెడ్డి, అంతారం లలిత, విజయ్‌కుమార్, బంటారం భద్రేశ్వర్ శేఖాపురం ఆంజనేయులు, సూర్యకాంత్, చిరంజీవి, శ్రీకాంత్, మల్లికార్జున్, రవి, ప్రవీణ్ ఉన్నారు.

### టమాట, కంది రైతులను ఆదుకుంటాం

తాండూరు: ఎంపీగా గెలిస్తే టమాట, కంది రైతులను ఆదుకుంటామని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన తాండూరులో మంగళవారం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. కందులు, టమోటాలకు గిట్టుబాటు ధర లభించే విధంగా కృషిచేస్తామని చెప్పారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఫోర్‌లైన్ రోడ్, రవాణారంగ అభివృద్ధికి ప్రయత్నిస్తానని చెప్పారు. అనంతరం కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తాండూరు నుంచి లింగంపల్లికి రైలులో సాధారణ బోగీలో వెళ్లారు.

# చేవెళ్ల అభివృద్ధి కోసం మరో అవకాశం ఇవ్వండి

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయం : పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

చేవెళ్ల, ఏప్రిల్ 2 : ప్రజలకు సేవ చేయాలనే తాను రాజకీయల్లోకి వచ్చానని, చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుతున్న తనను ప్రజలు మరోసారి ఎన్నికల్లో ఎంపీగా గెలిపించాలని చేవెళ్ల ఎంపీ, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలో నియోజకవర్గ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం పార్టీ ఇన్‌చార్జి భీంభరత్ అధ్యక్షతన నిర్వహించారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు. రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ చరిత్రలో నిలిచేలా రేవంత్‌రెడ్డి వంద రోజుల పాలనలో ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజారంజక పాలన అందిస్తున్నారని అన్నారు. బూత్‌స్థాయి నాయకులు పార్టీకి గుండెకాయ లాంటివారని అన్నారు. కాంగ్రెస్‌లో చేరడం సంతోషకరంగా ఉందన్నారు. హైదరాబాద్-బీజాపూర్ రహదారి పనులు త్వరలోనే పనులు చేపడుతారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల మధ్యే పోటీ ఉంటుందన్నారు. వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీకి పునర్‌వైభవం తేవాలన్నారు. 200యూనిట్ల వరకు ఎవరూ కరెంటు బిల్లు కట్టొద్దన్నారు. లోక్‌సభ ఎన్నికలు కాగానే పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌ల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు పోవడం ఖాయం అన్నారు. సమావేశంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు పి.వెంకట్‌స్వామి, పీసీబీ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, పీసీసీ కార్యదర్శులు జనార్దన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాయకులు వసంతం, దర్శన్, జ్యోత్స్న, బల్వంతరెడ్డి, బందారు ఆగిరెడ్డి, డి.వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, డి.సమతారెడ్డి, సరితారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బి.శైలజాఆగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కాగా తన 60సంవత్సరాల జీవితంలో తనపై ఒక్క కేసు కూడా లేదని, ఓర్వలేని మాజీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనపై కేసు పెట్టారని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఓడిపోగానే ప్రజల్లో కన్పించకుండా ఇప్పుడు ఓట్ల కోసం ఆయన గ్రామాల్లో తిరుగుతున్నారని ఆరోపించారు. గతంలో ఎంపీగా విశ్వేశ్వర్‌రెడ్డి ఏమీ చేయలేదనేది ప్రజలకు తెలుసన్నారు. అభివృద్ధిపై తనతో బహిరంగ చర్చకు రావాలని ఎంపీ సవాల్ విసిరారు. అబద్ధాలతో విశ్వేశ్వర్‌రెడ్డి మోసం చేసి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.




నిరసన వ్యక్తం చేస్తున్న మిషన్ భగీరథ ఉద్యోగులు

## ఆరునెలలుగా పెండింగ్‌లో వేతనాలు

- మిషన్ భగీరథ ఉద్యోగుల నిరసన

పరిగి, ఏప్రిల్ 2: ఆరు నెలలుగా తమకు వేతనాలు రావడంలేదని మిషన్ భగీరథలో పనిచేస్తున్న ఉద్యోగులు మంగళవారం పరిగిలోని మిషన్‌భగీరథ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ హెల్పర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జె.శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ నుంచి గత ఆగస్టులో మిషన్‌భగీరథ శాఖలోకి మార్చారని తెలిపారు. మిషన్‌భగీరథలో ఎనిమిది నెలలుగా పనిచేస్తుంటే కేవలం రెండు నెలల జీతం మాత్రమే వచ్చిందని తెలిపారు. ఆరునెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని వాపోయారు. వేతనాలు రాకపోతే జీవనం ఎలా గడుస్తుందని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జంగయ్య, బి.సుజాత, రాములు, ప్రకాశ్, హన్మయ్య, శేఖర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి దామగుండం రామలింగేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



పూడూరు, ఏప్రిల్ 2: మండలంలోని దామగుండం రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలు నేటి(బుధవారం)నుంచి ప్రారంభం కానున్నట్లు అర్చకులు బీమాచారి, నర్సింహాచారిలు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు(బుధవారం) నుంచి ఈనెల 7వ తేదీ వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. నేడు ఉదయం 11గంటలకు అఖండ దీపారాధన, ధ్వజారోహణం, రేపు(గురువారం) తెల్లవారుజామున అగ్నిగుండం, రుద్రాభిషేకం, సాయంత్రం 6 గంటలకు పార్వతి, రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవం, రాత్రి 10గంటలకు రథోత్సవం, 5వ తేదీన ఉదయం 10గంటలకు బిల్వపుష్పార్చన, రాత్రి 9గంటలకు దీపోత్సవం, 6వ తేదీన ఉదయం 6గంటలకు రుద్రాభిషేకం, సహస్రపుష్పార్చన, 7వ తేదీన ఉదయం 6గంటలకు రుద్రాభిషేకం, 10.30గంటలకు చక్రతీర్థ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరైన ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలి

- అదనపు కలెక్టర్‌కు ఎమ్మెల్యే సబితారెడ్డి వినతి

రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 2 : కష్టాల్లోని రైతులను ఆదుకోవాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సహచర ఎమ్మెల్యేలతో కలిసి కొంగర కలాన్‌లోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, రైతు భరోసాను అమలు చేయాలని, రైతులకు 2లక్షల రైతు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కరెంట్, నీళ్లు ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యం అని, ఇది ప్రకృతి కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని తెలిపారు. గత డిసెంబర్ 9నే 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదని, రైతుబంధును పెంచుతాం అని ఎకరాకు 5వేలు కూడా పూర్తిగా ఇవ్వలేదని విమర్శించారు. క్వింటాలు ధాన్యానికి 500 బోనస్ ఇస్తామని చెప్పారని, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పిలుపు మేరకు రైతుల సమస్యలపై నిరసన దీక్షలు, ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, యాదయ్య, జడ్పీటీసీ జంగారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ వెంకటరమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముగింపు వేడుకల్లో నిర్వాహకులు, భక్తులు

## ముగిసిన విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

తలకొండపల్లి, ఏప్రిల్ 2: చీపునుంతలలో నిర్మించిన శివ సీతారామాంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు మంగళవారం ముగిశాయి. 3రోజుల పాటు నిర్వహించిన గణపతి, సుబ్రహ్మణ్య, శివ, నంది, సీతారామ లక్ష్మణ, ఆంజనేయ, ధ్వజ స్తంభ, ప్రతిష్ఠ వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు. అర్చకులు శ్రీనివాసశర్మ, నర్సింహశర్మ, రాజుశర్మలు పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి రూ.10వేలు అందజేశారు. నాయకులు జనార్ధన్‌రెడ్డి, నరోత్తమ్ రెడ్డి, లింగంగౌడ్, లాలయ్యగౌడ్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## 'ఉపాధి'లో కూలీల సంఖ్య పెంచాలి

- గరిష్ఠ వేతనం పొందేలా చర్యలు తీసుకోవాలి
- డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్



మాట్లాడుతున్న శ్రీనివాస్

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 2: ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉపాధిహామీ కూలి అత్యధికంగా రూ.300కు పెంచినట్లు తెలిపారు. ప్రస్తుత సమయంలో వ్యవసాయ పనులు లేకపోవడంతో ఉపాధిలేని పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల సంఖ్య పెంచడం ద్వారా వారికి మేలు జరుగుతుందన్నారు. కూలీలందరూ నామమాత్రంగా గంట రెండు గంటలు పని చేసేవిధంగా ఎక్కువ సమయం కూలీ పనులు చేస్తే రూ.300 వేతనం కూలి వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి పనులను గుర్తిస్తూ కూలీలకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీదేవి, ఎంపీవో మోహన్, ఏపీవో మల్లికార్జున్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు

షాబాద్, ఏప్రిల్ 2: రంజాన్ నెలలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్, మత గురువు చెన్నాబాయి అన్నారు. మంగళవారం వారి ఆధ్వర్యంలో షాబాద్, మీరాపూర్ మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సోదరభావానికి ఇఫ్తార్‌లు దోహదం చేస్తాయన్నారు. కుల మతాలకు అతీతంగా పండగలు నిర్వహించుకుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు. సౌభ్రాతృత్వానికి భారత్ వేదిక అన్నారు. మీరాపూర్ ఇఫ్తార్‌లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పీసీసీ మెంబర్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, మాజిద్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడిని పరిష్కరించాలి

- డీఎల్పీవో శంకర్‌నాయక్



గౌతాపూర్‌లో మురుగునీటి కాల్వను పరిశీలిస్తున్న శంకర్ నాయక్

తాండూరు రూరల్, ఏప్రిల్ 2: వేసవిలో తాగునీటి సమస్యలపై గ్రామాల్లో ప్రత్యేకాధికారులు దృష్టి సారించాలని డీఎల్పీవో శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని గౌతాపూర్, చెంగోల్ గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శుల ద్వారా పరిష్కరించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటిని గ్రామంలో సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆయాశాఖల అధికారులు, ప్రత్యేకాధికారుల సమన్వయంతో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. గౌతాపూర్ ఎస్సీ కాలనీలో మిషన్ భగీరథ నీరు రావడంలేదని కాలనీవాసులు ఫిర్యాదు మేరకు డీఎల్పీవో పరిశీలించారు. పైప్‌లైన్ సరిగ్గా లేకపోవడంతో ఆశాఖ ఏఈతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో రతన్‌సింగ్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ఘనంగా విగ్రహాలు, నాభిశిల ప్రతిష్ఠాపన

షాబాద్, ఏప్రిల్ 2: రుద్రారంలో మూడు రోజుల పాటు నిర్వహించే గణపతి, ఈశ్వర, నవగ్రహ, నాభిశిల ప్రతిష్ఠాపన మహోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. గణపతి పుణ్యావచనం, యాగశాలప్రవేశం, దేవతాహ్వానం, జలాధివాసం కార్యక్రమాలను వేదపండితుల నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వర్ణలతసతీష్, సంజీవరెడ్డి, ఆర్.మహేందర్‌రెడ్డి, నర్సింహులు, విష్ణువర్దన్‌రెడ్డి పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న వేదపండితులు, గ్రామస్తులు



ఐటీబీపీ అధికారులతో చర్చిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా సహకరించాలి

- వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, ఏప్రిల్ 2: జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఐటీబీపీ అధికారులను కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు జిల్లాకు వచ్చిన ఐటీబీపీ ఎస్పీ ఆడోల్షీచార్స్, డీఎస్పీ సందీప్ కాల్కల్ మంగళవారం వికారాబాద్ ఎస్పీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లాకు వచ్చిన రెండు ఐటీబీపీ కంపెనీలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించి సున్నిత, అతి సున్నిత అంశాలపైన ఎస్పీ వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వైఎస్ ఎంపీపీ

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 2: మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్రె జంగమ్మ ఎన్నికలకోడ్‌ను ఉల్లంఘించి సోమవారం కొత్త బోరు మోటార్‌ను ప్రారంభించారు. మండలంలో కాచవానిసింగారం, మహేశ్వరినగర్‌లో గ్రామ పంచాయతీ నిధులతో బోరు వేయించారు. అనంతరం సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయినా వైఎస్ ఎంపీపీ కర్రె జంగమ్మ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి బోర్ మోటార్‌ను బిగించి అనంతరం ప్రారంభించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు పంచాయతీ కార్యదర్శి సమక్షంలో నూతన బోర్‌మోటార్‌కు కొబ్బరికాయలు కొట్టి ఎలా ప్రారంభిస్తారని పలువురు నాయకులు ఆరోపించారు. ఎన్నికల అధికారులు సంబంధింత అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి నూతన బోర్‌ను ప్రారంభిస్తున్న వైఎస్ ఎంపీపీ కర్రె జంగమ్మ

# మాదిగలకు ఎంపీ టికెట్లు కేటాయించాలి

ఇబ్రహీంపట్నం, మార్చి 2 : లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఎంపీ టికెట్లు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించాలనే డిమాండ్‌తో మంగళవారం ఇబ్రహీంపట్నంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. రాష్ట్రంలో మాదిగలకు కాంగ్రెస్ ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వలేదన్నారు. మాదిగ ఉపకులానికి చెందిన కడియం శ్రీహరి కూతురు కావ్యకు ఎంపీ టికెట్ ఇచ్చారని, 40ఏళ్లుగా రాజకీయ పదువులు అనుభవిస్తూ ఆర్థికంగా ఎదిగిన శ్రీహరి కుటుంబానికే మళ్లీ టికెట్ ఇచ్చారని, పేద మాదిగలకు అవకాశం ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింహ, శ్రీకాంత్, కాల్ల జంగయ్య, పాండు, మహేష్ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ


షాద్‌నగర్‌లో 5కే రన్ నిర్వహిస్తున్న ఉద్యోగులు

షాద్‌నగర్ అర్బన్/చేవెళ్ల, ఏప్రిల్ 2: ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని, ఇక్కడ వయోజన ఓటు హక్కుతో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని, ప్రలోభాలాకు లోనుకాకుండా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని షాద్‌నగర్ ఆర్డీవో వెంకటమాధవరావు పిలుపునిచ్చారు. తహసీల్దార్ పార్థసారథి ఆధ్వర్యంలో మంగళవారం స్టేడియం నుంచి చౌరస్తా వరకు ఓటు హక్కు వినియోగంపై 5కే రన్ నిర్వహించారు. నిజాయితీగా ఓటు వేస్తామని, వేయిస్తామని ప్రతిజ్ఞ చేశా రు. ఆర్డీవో మాట్లాడుతూ ఐదేళ్ల నిజాయితీతో పనిచేసే నాయకులకే ఓటు వేయాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలాకు లొంగకుండా కాకుండా ఓటును వినియోగించుకోవాలని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును పొంది, విధిగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కుల, మత, లింగ బేధాలు లేకుండా అందరికీ ఓటు హక్కును కల్పించిందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయిధం వంటిదన్నారు. ప్రజలు నిజాయితీగా ఓటు వేయాలని, ఓటు హక్కును దుర్వినియోగం చేయొద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, తహసీల్దార్లు విజయ్‌కుమార్, జగదీశ్వర్, రాజేశ్వర్, రవీందర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఓటు హక్కు ఉన్నవారంతా ఓటును సద్వినియోగం చేసుకోవాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు తమకు ఇష్టమైన అభ్యర్థికి వేసుకోవాలన్నారు. ఎవరూ ఓటును అమ్ముకోవద్దని సూచించారు. ఓటు ఉన్న వారు తప్పక ఓటు వేయాలన్నారు. ఓటుతోనే మంచి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేందర్, ఎంపీడీవో వెంకటయ్య, సీఐ హబీబుల్లాఖాన్, మనేజర్ అంజన్‌కుమార్, ఏపీవో నాగభూషణం, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


శంకర్‌పల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

## 19న చిలుకూరులో గరుడ ప్రసాదం పంపిణీ


మాట్లాడుతున్న అర్చకుడు రంగరాజన్

మొయినాబాద్ రూరల్, ఏప్రిల్ 2: ఈ నెల 19న శుక్రవారం గరుడ ప్రసాదాన్ని పంపిణీ చేస్తామని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ తెలిపారు. మంగళవారం ఆలయం వద్ద ఆయన మాట్లాడుతూ ప్రతి యేటి లాగే ఈ సారి కూడా గరుడ ప్రసాదాన్ని సంతానం కలగని మహిళలకు అందజేస్తామని తెలిపారు. 19న ఉదయం 7 నుంచి 9గంటల వరకు ఆలయ ప్రాంగణంలో ప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. సంతానం లేని మహిళలు ప్రసాదాన్ని తీసుకోవచ్చని తెలిపారు. మహిళలకు మాత్రమే ప్రసాదం ఇస్తామని రంగరాజన్ చెప్పారు.

## పనితీరును బట్టే ప్రజల్లో కీర్తి

ఆమనగల్లు, ఏప్రిల్ 2:పనితీరును బట్టే ఉద్యోగులకు ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని సీఐ ప్రమోద్‌కుమార్ అన్నారు. అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులు ప్రజాభిమానం చూరగొంటారన్నారు. ఆమనగల్లు పీఎస్‌లో హోంగార్డుగా పనిచేస్తూ ఫైర్ సర్వీసెస్‌లో ఉద్యోగం సాధించిన సుధాకర్‌ను మంగళవారం స్టేషన్‌లో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సై బాల్‌రామ్, లక్ష్మణ్, శివ, ఇబ్రహీం, సుజాత, పుష్పలత, ప్రతాప్, శివారెడ్డి పాల్గొన్నారు.


సుధాకర్‌ను సన్మానిస్తున్న సీఐ, ఎస్సై, సిబ్బంది

## చిన్నతూండ్లలో ఉచిత వైద్య శిబిరం


భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సీపీఎం కార్యకర్తలు

యాచారం, ఏప్రిల్ 2 : సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం చిన్నతూండ్లలో సీపీఎం, డీవైఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల కార్యకర్తలు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లిమ్స్ ఆసుపత్రి ఎండీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో 150మందిని పరీక్షించి మందులు అందజేశారు. గుండె సంబంభ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని గ్రామస్తులన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వినోద్‌కుమార్, బుగ్గ రాములు, కె.వినోద్‌కుమార్, రూపేందర్, వంశీ, రాకేశ్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## 'కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో వందేళ్ల విధ్వంసం'

కడ్తాల్, ఏప్రిల్ 2 :అధికారం పోయాక కేసీఆర్‌కు రైతులు, వారి బాధలు గుర్తొస్తున్నాయని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన పాపాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. మక్తమాదారంలో మంగళవారం విలేకరులతో నర్సింహ మాట్లాడుతూ ప్రజాగ్రహానికి గురై అధికారం కోల్పోయినా కేసీఆర్‌లో మార్పు రాలేదన్నారు. బీఆర్ఎస్‌ను నేతలువీడుతుంటే కేసీఆర్ అభద్రతతో ఏవేవో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కరువుకు కేసీఆరే కారణమన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో వందేళ్ల విధ్వంసం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు అందరికీ అందిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధికి కేసీఆర్ సాగిస్తున్న ఎత్తుగడలను ప్రజలు తిప్పి కొడతారన్నారు. బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యానాయక్, ప్యాక్స్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, నాయకులు కృష్ణ నాయక్, బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాన్ని అంకితభావంతో నిర్వర్తించాలి

తలకొండపల్లి, ఏప్రిల్ 2 : ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు, దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడెమోని శ్రీశైలం అన్నారు. అన్ని శాఖల్లో ఖాళీ ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందన్నారు. దేవుని పడకల్‌కు చెందిన నిరుపేదలు పారేశ, మణెమ్మల కుమారుడు శంకర్ ప్రభుత్వ ఉద్యోగం సాధించిన నేపథ్యంలో మంగళవారం పూలమాలలు, శాలువాలతో శంకర్‌ను సత్కరించారు. ఉద్యోగాన్ని అంకితభావంతో నిర్వర్తించి గుర్తింపు పొందాలన్నారు. కార్యక్రమంలో యాదయ్య, శ్రీను, శ్రీశైలం పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సబితారెడ్డి పరామర్శ

కందుకూరు, ఏప్రిల్ 2: వివిధ గ్రామాల్లో వేర్వేరు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి మంగళవారం పరామర్శించారు. సొసైటీ డైరెక్టర్ పొట్టి ఆనంద్ తల్లి మైసమ్మ అనారోగ్యంతో మరణించారు. ఆమె దశదిన కర్మకు ఎమ్మెల్యే హాజరై మైసమ్మ కుటుంబీకులను పరామర్శించారు. ముచ్చర్లలో మరణించిన కమ్మరి వీరాచారి కుటుంబాన్ని పరామర్శించారు. వీరాచారి భార్య జ్యోత్స్నకు మనోధైర్యం చెప్పారు. సాయిరెడ్డిగూడలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంగల్ల రాములు ఇటీవల మరణించగా ఆయన కుటంబాన్నీ సబితారెడ్డి పరామర్శించారు. ఆవె వెంట జడ్పీటీసీ బి.జంగారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ సురేందర్‌రెడ్డి, ప్యాక్స్ ఛైర్మన్ డి.చంద్రశేఖర్, వైఎస్ ఛైర్మన్ విజయేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జయేందర్, లేడీవింగ్ ప్రెసిడెంట్ దాసర్లపల్లి ఎంపీటీసీ ఇందిరదేవేందర్, నాయకులు కార్తీక్, బర్కం వెంకటేశ్, దీక్షిత్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, మల్లేష్, దామోదర్‌రెడ్డి ఉన్నారు.

## లేఔట్‌ను ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

చేవెళ్ల, ఏప్రిల్ 2 : లే అవుట్‌ను ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బీడీఎల్ వేల్ఫేర్ అసోసియేషన్ లేఅవుట్ సభ్యులు, ప్లాట్స్ యజమానులు డిమాండ్ చేశారు. శంకర్‌పల్లి పరిధిలోని లేఔట్ యజమానులు, సభ్యులు, మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ శంకర్‌పల్లి సర్వే నంబర్లు 208, 209, 20, 211, 212, 213లలో 18ఎకరాల38గుంటలను 2011లో కొన్నామని తెలిపారు. 2013లో హెచ్ఎండిఏ నుంచి లే అఔట్‌కు అనుమతులు వచ్చాయన్నారు. లేఔట్ చేసి 13ఏళ్ల అనంతరం సర్వే నంబర్ 242పార్ట్‌లో 3ఎకరాల భూమి తనదంటు తోట శ్రీనివాస్‌రెడ్డి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని వాపోయారు. శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరులతో లేఔట్‌లో పార్కుస్థలం, డ్రైనేజీ పైపులు, ప్లాట్ల ప్రహరీ, బీటి రోడ్డును జెసీబీతో ధ్వంసం చేశాడన్నారు. 12ఫీట్ల ఐరన్ రాడ్లలో ప్రహరీ కట్టేందుకు ప్రయత్నిస్తుండగా తమకు సమాచారం అందిందన్నారు. తాను పోలీసులకు ఫిర్యాదుచేశామని, శ్రీనివాస్‌రెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.

# కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటా


అన్నాస్‌పల్లిలో పూజలు నిర్వహిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు, ఏప్రిల్ 2 : నిరుపేదలు, కష్టాల్లో ఉన్న వారికి ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఆపన్న హస్తం అందించి ఆదుకుంటున్నట్లు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, పేదలకు మేలు చేయాలన్నదే తన ధ్యేయం అని పేర్కొన్నారు. ఆమనగల్లు, కడ్తాల, వెల్దండ, కల్వకుర్తి మండలాల్లో మంగళవారం రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. అన్నాస్‌పల్లి సమీపంలోని రామేశ్వర వీరాంజనేయ క్షేత్రంలో నిర్మించిన సీతారాముల, శివపార్వతుల, సరస్వతిదేవి ఆలయాలను సందర్శించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డితో కలిసి స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో రాఘవేందర్‌రెడ్డిని సత్కరించారు. కడ్తాలకు చేరుకొని ఇటీవల మృతి చెందిన గూడూరు నారాయణ రెడ్డి కుమారులైన డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డిలను పరామర్శించారు. ఆమనగల్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ కుమారుడు పార్థసారథి అనారోగ్యానికి గురైన విషయాన్ని తెలుసుకున్న సుంకిరెడ్డి ఆయన ఇంటికి చేరుకొని పరామర్శించారు. అలాగే గానుఘట్టు తండాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని, రాఘాయిపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన మల్లేశ్ కుటుంబాన్ని రాఘవేందర్‌రెడ్డి పరామర్శించారు. పలు శుభకార్యాల్లోనూ పాల్గొన్నారు. ప్రభుత్వ పరంగానూ పేదలకు తగిన సాయం అందేలా చూస్తానని సుంకిరెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు మండ్లి రాములు, అనిల్, రచ్చ శ్రీరాములు, దళపతి, రాజశేఖర్, చంద్రశేఖర్, రఘు, సుధీర్‌రెడ్డి, శంకర్, అనిల్‌కుమార్, రవీందర్‌గౌడ్, కేశవులు, శ్రీరాములు, భరత్, సాయి, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అభినవ్‌రెడ్డి పాల్గొన్నారు.

# బహుజన విప్లవ వీరుడు సర్దార్ పాపన్నగౌడ్


కందుకూరులో పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

కందుకూరు/చేవెళ్ల, ఏప్రిల్ 2 : బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ అని మండల గౌడ సంఘం అధ్యక్షుడు అనెగౌని పాండుగౌడ్ అన్నారు. పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేశారు. పాపన్న 16వ శతాబ్దంలోనే గొరిల్లా సైన్యాన్ని ఏర్పాటుచేసి, అప్పటి మొగల్ పాలకుల ఆగడాలకు ఎదుర్కొని భువనగిరి కోటను స్వాధీనం చేసుకున్నాడని తెలిపారు. ఆయనను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రమేష్‌గౌడ్, బాలరాజ్‌గౌడ్, సురేష్‌గౌడ్, పాండుగౌడ్, రవీందర్‌గౌడ్, యుగేందర్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్‌గౌడ్, శ్రీరాములుగౌడ్, కృష్ణ గౌడ్, యాదగిరిగౌడ్, జంగయ్యగౌడ్, బి.సుధాకర్‌గౌడ్, తదితరలు పాల్గొన్నారు. చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్‌రెడ్డిలు చేవెళ్లలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేశారు. పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన చూపిన మార్గంలో మనం నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి భీం భరత్, నాయకులు వసంతం, షాబాద్ దర్శన్, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, నాయకులు పాండుయాదవ్, శైలజాఆగిరెడ్డి, గంగి యాదయ్య శ్రీనివాస్, గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పట్నం మున్సిపాలిటీలో ముగిసిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం


రోడ్లపై చెత్త ఊడుస్తున్న పారిశుధ్య సిబ్బంది

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 : నెల రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మార్చి 1 నుంచి కార్యక్రమం నిర్వహించారు. 24 వార్డుల్లో పనులు చేపట్టారు. చెత్త తొలగించడం, మురుగు నిల్వ ఉండకుండా డ్రెయిన్లలో పూడికతీత చేపట్టారు. పిచ్చి మొక్కలను తొలగించారు. ఇది నెల రోజుల కార్యక్రమం కాదని, నిరంతరం కొనసాగిస్తామని మున్సిపల్ కమిషనర్ పి.రవీందర్‌సాగర్ తెలిపారు. ప్రజలుకూడా సహకరించాలని ఆయన కోరారు. ఆరుబయట చెత్తవేయొద్దని, నిల్వచేసి మున్సిపల్ వాహనాల్లో వేయాలని ఆయన సూచించారు.

**తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు**

మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. రోజుకు 40లక్షల లీటర్లు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే రోజూ వాడకానికి 95బోర్లతో 5లక్షల లీటర్ల నీటిని అంజేస్తున్నామన్నారు. మరో 11చోట్ల బోరు మోటర్లు రిపేరు చేసి అందుబాటులోకి తెస్తామన్నారు.

**ఎర్లీబర్డ్ స్కీం.. ట్యాక్సులో 5శాతం రిబేటు**

2024-25కు ముందుగానే అంటే ఈ నెలాఖరు వరకు ఆస్తి పన్ను చెల్లించిన వారికి 5శాతం రిబేటు ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ అవకాశాన్ని మున్సిపాలిటీ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# కల్వకోల్‌లో ఘనంగా చౌడమ్మ బోనాలు


అమ్మవారికి మొక్కుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 2 : కల్వకోల్‌లో మంగళవారం చౌడమ్మ విగ్రహ ప్రతిష్ఠ, బోనాలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సబితారెడ్డి హాజరై పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నా అన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు థామస్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, పాండుయాదవ్, అంబయ్య, రాజునాయక్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మెడికల్ కిట్ల పంపిణీ

తలకొండపల్లి, ఏప్రిల్ 2 : జంగారెడ్డిపల్లిలో ఉపాధి హామి కూలీలకు మంగళవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు పంపిణీ చేశారు. వేసవి నేపథ్యంలో ఆశా కార్యకర్తలు కూలీలకు పని ప్రదేశాల్లో వాటిని అందజేశారు. మండుతున్న ఎండల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూలీలకు ఆరోగ్య కార్యకర్తలు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానయ్య, ఫీల్డ్‌అసిస్టెంట్ సాలయ్య, ఆశాలు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యుదాఘాతంతో వలస కూలీ మృతి


మృతిచెందిన అనిల్‌కుమార్

కేశంపేట, ఏప్రిల్ 2 : మండల పరిధి అల్వాల శివారులో కరెంట్ షాక్‌తో వలస కూలీ మృతిచెందాడు. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన జార్జికుమార్, అనిల్‌కుమార్, మనోజ్‌కుమార్‌లు అల్వాల శివారులో సిమెంట్ పలుకలు, స్తంభాల తయారీ పనుల్లో దండె మహేష్ అనే వ్యక్తి వద్ద పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం ఈ ముగ్గురు పనులు చేస్తుండగా ఒక్కసారిగా కరెంట్ షాక్ కొట్టింది. వారిలో అనిల్‌కుమార్(22) తీవ్రంగా గాయపడ్డాడు. షాద్‌నగర్ ఆస్పత్రికి తరలించగా మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. అనిల్ అన్న మనోజ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై వివరించారు.

## మోపెడ్‌ను ఢీకొన్న లారీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

చేవెళ్ల, ఏప్రిల్ 2 : అతివేగంగా వచ్చిన లారీ ముందు వెళ్తున్న మోపెడ్(టీవీఎస్ ఎక్సెల్)ను ఢీకొనడంతో ఇద్దరు వృద్ధుల కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. ఈ సంఘటన చేవెళ్ల పరిధిలో మంగళవారం ఉదయం చోటు చేసుకోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షాబాద్ మండలం ఎర్రోనిగూడకు చెందిన మకుటం నర్సింలు, సోమయ్య ఇద్దరూ గ్రామాల్లో తిరుగుతూ బుర్రకథలు చెప్పుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం రాత్రి బుర్రకథ చెప్పేందుకు వెళ్లి మోపెడ్‌పై మంగళవారం ఉదయం సొంతూరు వెళ్తుండగా అల్లావాడ స్టేజీ సమీపంలో వెనుక నుంచి లారీ ఢీకొంది. ఇద్దరి కాళ్లపై నుంచి లారీ టైర్లు వెళ్లడంతో కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. స్థానికులు అంబులెన్స్‌లో వారిని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరిస్థితి విషమంగా ఉందని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉరేసుకొని కార్మికుడి ఆత్మహత్య

నందిగామ, ఏప్రిల్ 2: మండలంలోని వీర్లపల్లి శివారులో గల జాగృతి పరిశ్రమ కార్మికుడు రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన రమేష్ భుయాన్(25) 2 సంవత్సరాలుగా జాగృతి పరిశ్రమలో ఉద్యోగం చేస్తూ పరిశ్రమకు సంబంధించిన రూమ్‌లో ఉంటున్నాడు. ఉన్నట్టుండి మంగళవారం తను ఉంటున్న రూమ్‌లో రమేష్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టు మార్టం కోసం మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి అన్న సత్యేంద్ర భుయాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సబ్‌ఇన్‌స్పెక్టర్ గోపాలక్రిష్ణ తెలిపారు.

## వసూళ్లకు పాల్పడుతున్న నిందితుడి రిమాండ్

శంషాబాద్, ఏప్రిల్ 2: పోలీసుల పేరు చెప్పి డబ్బు వసూలు చేస్తున్న వ్యక్తిని ఆర్జీఐఏ పోలీసులు మంగళవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన రాజ్‌కుమార్ కొన్నిరోజులుగా తాను పోలీసునని వాట్సాప్ డీపీ పెట్టుకొని బైక్ మెకానిషాపుల్లో వసూళ్లకు పాల్పడుతున్నాడు. అతడిని పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. రాజ్‌కుమార్ శంషాబాద్‌లోని ఎంఎస్ బైక్ మెకానిక్‌తో మాట్లాడుతూ.. 'నా బైక్ నీతో రిపేర్ చేయిస్తే పూర్తిగాపాడైంది. ఇందుకు నాకు 50వేల చెల్లించాలి.' అని డిమాండ్ చేశాడు.డబ్బు ఇవ్వకుంటే పోలీస్‌స్టేషన్‌లో వేస్తానన్నాడు. దీంతో మెకానిక్ అతడికి 2వే గుగుల్ పే చేశాడు. కర్నూల్, కడప, తిరుపతి ప్రాంతాల్లో 30మందిని మోసం చేసినట్టు తేలింది. అతడిని అరెస్టుచేసి రిమాండ్ చేశామని పోలీసులు తెలిపారు.

# ఎత్తుపల్లాలు లేకుండా రోడ్డు విస్తరణ

షాద్‌నగర్ అర్బన్, మార్చి 2: షాద్‌నగర్ చౌరస్తా నుంచి జాతీయ రహదారి సోలిపూర్ వై జంక్షన్ వరకు ఎత్తుపల్లాలు లేకుండా నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ పనులను పూర్తిచేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. రూ. 45కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులపై మంగళవారం ఆర్అండ్‌బీ డీఈ రవీందర్, ఏఈ రాజశేఖర్‌లతో సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో షాద్‌నగర్ చౌరస్తా నుంచి కొత్తూర్ అయ్యప్ప ఆలయం వరకు జరిగిన రోడ్డు విస్తరణ పనుల్లో రోడ్డు గడ్డలను తొలగించకుండా వేయడంతో, రోడ్డు ఎత్తు పెరిగి దుకాణ సముదాయాలు, కాలనీలు, చివరికి వేంకటేశ్వరస్వామి ఆలయం సైతం రోడ్డు కిందకి మారిందన్నారు. ఇప్పుడు అలాంటి తప్పు జరుగకుండా రోడ్డు గడ్డలను తగ్గించి, రోడ్డును సమాంతరంగా వేయాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపి ఆమోదం తెప్పించినట్టు తెలిపారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నాణ్యత ప్రమాణాలతో రోడ్డు విస్తరణ పూర్తవుతోందన్నారు. ఇరువైపులా డ్రైనేజ్ నిర్మాణం, మధ్యలో డివైడర్‌ను ఏర్పాటు చేసి, పూలమొక్కలు, విద్యుత్తు లైట్లను ఏర్పాటు చేయిస్తామని వెల్లడించారు.


ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

# కుల వృత్తుల వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

ఆమనగల్లు, ఏప్రిల్ 2 : కులవృత్తుల వారి సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆయా వర్గాల శ్రేయస్సును కాంక్షించి సీఎం రేవంత్‌రెడ్డి కొత్తగా 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం వడ్డెర సంఘం నాయకులతో మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి సమావేశమయ్యారు. సంఘం మండల అధ్యక్షుడు గండి కోట మల్లేశ్ ఆధ్వర్యంలో నారాయణరెడ్డిని సత్కరించారు. రాష్ట్రంలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. వడ్డెరల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని అభ్యర్థించారు. ఆయా సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్రాభివృద్ధి, పేదరిక నిర్మూలన, కులవృత్తుల వారి శ్రేయస్సుకు కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటుందని ఎమ్మెల్యే చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో అభయ హస్తం పేరిట కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసి మాట నిలుపుకుందన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్ ప్రజాపాలన ధ్యేయమని నారాయణరెడ్డి పేర్కొన్నారు. కులవృత్తులకు సాంకేతికతను జోడించి మరింత ముందుకు తీసుకెళ్లాలన్నదే తమ కర్తవ్యం అని తెలిపారు. ఈ ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. గత ప్రభుత్వం వడ్డెరలను నిర్లక్ష్యం చేసిందని, ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతనిచ్చి భరోసా కల్పించాలని సంఘం అధ్యక్షుడు మల్లేశ్ కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు మల్లయ్య, యాదగిరిరెడ్డి, శంకర్,వడ్డెర సంఘం నాయకులు దేరంగుల వెంకటేశ్, గండికోట శంకర్, సంపంగి శ్రీనివాస్, వరికుప్పలగణేశ్, గడికోట మురళి, ఆంజనేయులు, గోవింద్, నిరంజన్, రాము, నర్సింహ, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.


నారాయణరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న మల్లేశ్, నాయకులు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు
# సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు, ఏప్రిల్ 2: వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మండంలోని అన్ని గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం ఛైర్మన్ డి.చంద్రశేఖర్ కోరారు. మంగళవారం కందుకూరులోని సొసైటీ కార్యాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దళారులతో రైతులు మోసపోవద్దని కోరారు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్మి 'ఏ' గ్రేడ్‌కు క్వింటాలుకు రూ.2,203, సాధారణ రకానికి 2,183 రూపాలయల మద్దతు ధర ఇస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం వైఎస్ ఛైర్మన్ గోపిరెడ్డి విజయేందర్‌రెడ్డి, డైరెక్టర్లు సురసాని శేఖర్‌రెడ్డి, నర్ల నర్సింహ, తీగల జగదీశ్వర్‌రెడ్డి, సత్తినేని వెంకటరాంరెడ్డి, ఎల్.అంజయ్య, సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి, సిబ్బంది రాములు, రైతులు పాల్గొన్నారు.

## దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదం

ఆమనగల్లు, ఏప్రిల్ 2 : ఆలయాల నిర్మాణం, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తిభావం విరాజిల్లి తద్వారా సమాజ శాంతి స్థాపనకు దోహదపడుతాయని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. మంచి మార్గంలో నడిచే వారికి దైవానుగ్రహం తప్పక లభిస్తుందని పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లిలో నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టిన కంఠమహేశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం జైపాల్‌యాదవ్ సందర్శించారు. ఆలయంలో స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి రూ.10వేలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు జైపాల్ యాదవ్‌ను సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగే వారు ఆనందమయ జీవితాన్ని పొందుతారన్నారు. మానవాళి సన్మార్గ పురోగమనానికి, సమాజ శాంతి స్థాపనకు దైవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. దైవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని జైపాల్ కోరారు. దైవ భక్తిని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలెపల్లి ఎంపీటీసీ దోనాదుల కుమార్, గౌడ సంఘం జిల్లా నాయకుడు తిరుపతిగౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు లాలయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ శేఖర్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల దాహార్తిని తీర్చాలి

కడ్తాల్, ఏప్రిల్ 2 : రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ఎండల నేపథ్యంలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ఇప్పటి నుంచే గ్రామాల్లో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి కోరారు. చెరువు, కుంటలు, బోర్లు ఎండి పశువులు నీటికి ఇబ్బంది పడుతున్నాయన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కలకు వేర్వేరుగా ఆయన విన్నవించినట్టు చెప్పారు. గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో గతంలో నిర్మించిన నీటి తొట్లను పునరుద్ధరించి పశువులకు తాగునీటినందించాలని ఆయన కోరారు. భూగర్భ జలాలు అడుగంటుతూ బోర్లు ఎండిపోతున్నాయన్నారు. దీంతో పశువుల తాగునీటికి సైతం రైతులు ఇబ్బందులు పడుతున్నారని లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో కూడా అంతరాయం కలగకుండా అధికారులు, నేతలు చూడాలని కోరారు.

## సంక్షిప్తంగా..

● **ఆమనగల్లు:** సర్ధార్ పాపన్న పోరాట పటిమ, సేవా నిరతి అందరికి ఆదర్శనీయమని గౌడ సంఘం తాలుకా అధ్యక్షుడు చుక్క అల్లాజీగౌడ్, ఉపాధ్యక్షుడు గంగ రవీందర్‌గౌడ్ అన్నారు. దేశంలో మొఘల్ సామ్రాజ్య పాలకుల ఆధిపత్యాన్ని ఎదురించి బహుజన రాజ్య స్థాపన, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పరితపించిన బహుజన విప్లవ వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న అని, ఆయన ఆశయ సాధనకు మనం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమనగల్లులో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పాపన్నగౌడ్ యువజన సంఘం అధ్యక్షుడు గుండ్రాతికుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పోరాట పటిమను నాయకులు కొనియాడారు. ఆయన మార్గం అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, దూసకంటి యాదయ్య, మున్సిపల్ అధ్యక్షుడు గజ్జె వెంకటయ్య గౌడ్, నాయకులు రాజేశ్, అల్లాజీ, కుమార్, నాగయ్య, రాజు, శ్రీశైలం, పరమేశ్, నిరంజన్, మల్లేశ్, శ్రీకాంత్, లక్ష్మణ్, న రేశ్, రాఘవేందర్, మనోజ్, రామకృష్ణ, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

● **ఆమనగల్లు:** నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ సన్నాహక సమావేశం బుధవారం ఉదయం 10గంటలకు నాగర్‌కర్నూల్‌లో ఏర్పాటు చేసినట్లు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు జగన్, బీచ్యనాయక్, ప్రభాకర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల నాయకులు రావాలని కోరారు.